ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 11.02.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. గత దశాబ్ద కాలంలో భారత్ ఆర్థిక రంగంలో 10వ స్థానం నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ఈ రోజు యునాని దినోత్సవం సందర్భంగా - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు.
3. ఫ్రాన్స్ లో జరిగే కృత్రిమ మేధా - ఏఐ కార్యాచరణ శిఖరాగ్ర సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యాక్రాన్ తో కలిసి అధ్యక్షత వహిస్తారు.
4. ఈ రోజు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా హోంమంత్రి అమిత్ షాతో సహా పలువురు ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

---------------------

**REV. PM-ENERGY WEEK**

గత దశాబ్ద కాలంలో భారత్ ఆర్థిక వ్యవస్థలో 10వ స్థానం నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు ఉదయం ద్వారకలోని యశోభూమిలో 2025 ఇండియా ఇంధన వారోత్సవాన్ని

ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ.. దేశంలో సౌరశక్తి ఉత్పత్తి సామర్థ్యం 32 రెట్లు పెరిగిందని, సౌరవిద్యుత్ ఉత్పత్తి చేసే దేశాల్లో భారత్ 3వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. పారిస్ జి20 ఒప్పందాల లక్ష్యాలను చేరుకున్న తొలి దేశంగా భారత్ నిలిచిందని మోదీ అన్నారు.

-------------**బైట్**--------

భారత్ స్వయంగా అభివృద్ధి చెందుతూ - ప్రపంచ దేశాలు కూడా అభివృద్ధి బాటలో నడిచేందుకు దోహదపడుతుందని మోదీ అన్నారు. ఈ ఘనత సాధించడంలో దేశ ఇంధన రంగం గణనీయ పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈనాడు భారతదేశ జీవ ఇంధన పరిశ్రమ - వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ మేరకు దేశంలో 500 మిలియన్ మెట్రిక్ టన్నుల స్థిరమైన ఫీడ్‌స్టాక్ ఉందని మోదీ తెలిపారు. దేశంలో ప్రస్తుతం 19 శాతం ఇథనాల్‌ను ఉత్పత్తి జరుగుతోందని, ఇది విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడంలో సహాయపడుతోందని, రైతులకు గణనీయమైన ఆదాయాన్ని అందిస్తోందని, కార్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తోందని అన్నారు. 2025 అక్టోబరు కల్లా 20 శాతం ఇథనాల్ ఉత్పత్తి సాధించడం లక్ష్యంగా కలిగి ఉన్నట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

-------------**బైట్**--------

'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద, దేశం స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిందని ప్రధాన మంత్రి చెప్పారు. అభివృద్ధి చెందనున్న భారతదేశానికి - రాబోయే రెండు దశాబ్దాలు - చాలా కీలకమని, రానున్న 5 సంవత్సరాలలో దేశం అనేక ప్రధాన లక్ష్యాలను సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

------------**బైట్**--------

**NSD**

------------------------

## MORN. PREZ - UNANI DAY

ఈ రోజు యునాని దినోత్సవం సందర్భంగా - రాష్ట్రపతి ద్రౌపది ముర్మ న్యూఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ సదస్సులో కేంద్ర శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి - డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా పాల్గొంటారు. ప్రముఖ యునాని వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు హకీమ్ అజ్మల్ ఖాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీని యునానీ దినోత్సవంగా జరుపుకుంటారు. "యునాని వైద్యంలో సమగ్ర ఆరోగ్య పరిష్కారాలు- యునాని మందుల్లో నూతన ఆవిష్కరణలు' - ఒక మార్గం" అనే అంశంపై - యునాని వైద్య కేంద్ర పరిశోధనా మండలి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని - ప్రధాన పరిశోధన సంస్థ - రెండు రోజుల ఈ అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మానవాళి క్షేమం, ఆరోగ్య సంరక్షణను పెంపొందించడంలో యూనాని మందుల ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------

## REV. PM MODI- FRANCE VISIT

ఫ్రాన్స్ లో జరిగే కృత్రిమ మేధా - ఏఐ కార్యాచరణ శిఖరాగ్ర సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యాక్రాన్ తో కలిసి  సహ్ అధ్యక్షత

వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధా ప్రమాణాలను రూపొందించడం, బాధ్యతయుతమైన ఏఐ అభివృద్ధిని ప్రోత్సహించడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక భాగస్వామ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తో  ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలపై కూడా ఇరువురు నాయకులు సంతకాలు చేసే అవకాశం ఉంది. అనంతరం చారిత్రాత్మక ఫ్రెంచ్ నగరమైన మార్సెలీలో కొత్త భారత కాన్సులేట్ జనరల్ కార్యాలాయాన్ని కూడా మోదీ ప్రారంభిస్తారు. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య అంతర్జాతీయ సహకారానికి ప్రధాన గుర్తుగా ఉన్న అంతర్జాతీయ ప్రయోగాత్మక థర్మో న్యూక్లియర్ రియాక్టర్ - ఐటీఈఆర్ ప్రాజెక్టును కూడా మోదీ సందర్శిస్తారు. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికులకు మోదీ నివాళులర్పిస్తారు.

**NSD**

-----------------------

**J&K- AMIT SHAH - OMAR ABDULLAH MEET**

జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నిన్న న్యూఢిల్లీలో  కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్లా - హోం మంత్రితో పలు కీలక అంశాలపై చర్చించారు. అనతంరం విలేకరులతో మాట్లాడుతూ అబ్దుల్లా.... జమ్మూ & కాశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ, శాంతిభద్రతలు, రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వంటి పలు అంశాలపై అమిత్ షా తో చర్చించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒమర్ అబ్దుల్లా - అమిత్

షాతో సమావేశం కావడం ఇది మూడవసారి.

**NSD**

------------------------

## PANDIT DEENDAYAL

ఈ రోజు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా హోంమంత్రి అమిత్ షా సహ్ దేశ ప్రజలు, ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ - తన జీవితాంతం భారత్ కీర్తిని పునరుద్ధరించడానికి అంకితభావంతో కృషి చేశారని సోషల్ మీడియా పోస్ట్ లో అమిత్ షా పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాళ్ అభ్యుదయ భావాలు - దేశ ప్రజలను ఎల్లప్పుడు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు - జేపీ నడ్డా ఇతర పార్టీ నేతలు కూడా ఈరోజు న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్‌కు ఘనంగా నివాళులర్పించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 1953 నుండి 1968 వరకు భారతీయ జనసంఘ్ నాయకుడిగా ఉన్నారు. బిజెపి ఆవిర్భావం నుండి ఆయన సైద్ధాంతిక మార్గదర్శకత్వం నైతిక స్ఫూర్తికి మూలంగా నిలిచింది.

**NSD**

------------------------

## UN- YEMEN

హౌతీ తిరుగుబాటుదారులు - మరో ఎనిమిది మంది – ఐక్యరాజ్య సమితి సిబ్బందిని నిర్బంధించడంతో - యెమెన్‌లోని సాదాలో - తమ మానవతా కార్యకలాపాలను నిలిపివేసినట్లు - ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అక్కడ సరైన

భద్రతా పరిస్థితులు లేనందున – అన్ని సహాయ కార్యకలాపాలు నిలిపివేయాలని నిర్ణయించినట్లు ఐక్యరాజ్య సమితి ఒక ప్రకటనలో తెలిపింది. కాగా నిర్బంధంలో ఉన్న యునైటెడ్ నేషన్స్ సిబ్బందిని విడుదల చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా నిర్బంధించిన UN సిబ్బందిలో - సౌదీ అరేబియాతో సహా యెమెన్ ఉత్తర సరిహద్దులోని సాదాలో పనిచేస్తున్న ఆరుగురు వ్యక్తులు కూడా ఉన్నారని, దీంతో ఐక్యరాజ్య సమితి కార్యాచరణపై ప్రభావం చూపుతుందని పేర్కొంది.

**NSD**

-----------------------

**MORN. DRUG SEIZURE**

మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా గతేడాది 25 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2023లో 16 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన 292 కిలోల కొకైన్ ను స్వాధీనం చేసుకోగా, 2024లో 1426 కిలో గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు హోంమంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**TRIPTI** **DP-I**

**11.02.2025**

**REV.** **PM-ENERGY** **WEEK**

Prime Minister Narendra Modi has said, India has become the 5th

largest economy over the past decade, up from the 10th position. The Prime Minister made these remarks while virtually inaugurating India Energy Week 2025 at Yashobhumi in Dwarka this morning. Mr Modi emphasised that the country's solar energy generation capacity has increased 32 times. He mentioned that India is the 3rd largest solar power generating nation. The Prime Minister added that non-fossil fuel energy capacity has tripled. He said that India is the first nation to meet the goals of the agreements of the Paris G20.
**(Byte-PM)**

Prime Minister Modi underscored that India is driving not only its own growth but also the world's growth. He highlighted that the country's energy sector plays a significant role in achieving this feat. Mr Modi said, today, India's biofuel industry is ready to grow rapidly. He added that the country has 500 million metric tonnes of sustainable feedstock.
**(Byte-PM)**

Speaking about ethanol blending, Mr. Modi said, the country is currently blending 19 percent ethanol, which has helped save Foreign Exchange, generated substantial revenue for farmers, and significantly reduced $CO_2$ emissions. The Prime Minister stated that India is on track to achieve the 20 percent ethanol blending mandate before October 2025.
**(Byte-PM)**

The Prime Minister highlighted that under the 'Make in India' initiative, the country is focused on strengthening local supply chains and manufacturing. Mr. Modi underlined that the next two decades will be crucial for a developed India adding that in the next 5 years the country will cross many major milestones. He noted that many of India's energy goals align with the 2030 deadline. He acknowledged that these goals may seem ambitious, but the progress made over the last 10 years has instilled confidence that India will achieve them.
**(Byte-PM)**

**<><><>PALLAVI/1142**

**VISHNU :: AARTI MP-I**
**11.02.2025**

**J&K- AMIT SHAH - OMAR ABDULLAH MEET**

Chief Minister Omar Abdullah met Union Home Minister Amit Shah in

the Parliament in New Delhi yesterday. Following the meeting, Mr. Abdullah shared that he had a detailed discussion with the Home Minister on a range of important issues. He told reporters that the conversation covered topics such as the restoration of J&K's statehood, the security situation, governance, and the upcoming budget session of the Assembly.

This marks Omar Abdullah's third meeting with Union Home Minister Amit Shah since assuming office as the J&K Chief Minister. It may be recalled that soon after taking office, the Chief Minister met with the Union Home Minister on October 23, 2024, during his first visit to New Delhi. A second meeting took place on December 19, 2024, where they discussed the restoration of statehood for J&K and the challenges faced by the Union Territory's elected government.

**<><><> N. Gulshan Raina/Jammu /Mail/0754 hrs**

**TRIPTI** **DP-I**
**11.02.2025**

**PANDIT DEENDAYAL**

Pandit Deendayal Upadhyaya is being remembered on his death anniversary today. Paying his tributes, Home Minister Amit Shah said, Pandit Deendayal Upadhyaya spent every moment of his life to restore the glory of mother India. In a social media post, Mr Shah credited Pandit Deendayal for establishing the principle of Antyodaya in Indian politics and said his thoughts and principles will always inspire the countrymen to serve the people. BJP National President, JP Nadda and other party leaders also paid tribute to Pandit Deendayal Upadhyay at the party Headquarters in New Delhi today.

Pandit Deendayal Upadhyaya was the leader of the Bharatiya Jana Sangh from 1953 to 1968. He has been the source of ideological guidance and moral inspiration for the BJP since its inception. His treatise Integral Humanism, which is a critique of both communism and capitalism, provides a holistic alternative perspective for political action.

**<><><> PRIYA/1106**

**VISHNU** **MP-II** **11.02.2025**
**UN- YEMEN**

The United Nations has said it has suspended its humanitarian

operations in Saada, Yemen, after the detention of eight more UN staffers by the Houthi rebels. In a statement yesterday, the UN said the extraordinary decision to pause all operations and programmes was taken due to lack of necessary security conditions. The pause in operations is meant to give the Houthis and the world body time to arrange the release of arbitrarily detained UN personnel. It said the latest detained UN staffers included six working in Saada, on Yemen's northern border with Saudi Arabia, impacting the UN's ability to operate.

**<><><> SANYUKTA/NET/0831 HRS**

**VISHNU MP-I 11.02.2025**

**REV. PM MODI- FRANCE VISIT (WITH V/C)**

Prime Minister Narendra Modi will hold talks with French President Emmanuel Macron in Paris today, aimed at further strengthening India-France relations. He will also engage in key bilateral discussions, where several important bilateral deals are also expected to be signed between India and France. He will also set to take part in the AI Action Summit today, where India is co-chairing with the objective of establishing global AI standards and promoting responsible AI development. We have more from our correspondent:-

**V/C-RAJADURAI**

***As artificial intelligence rapidly transforms our world-and raises concerns about privacy, bias, and job losses-the Prime Minister, along with other leaders, will deliberate on establishing global AI standards and promoting the responsible development of this technology. A leaders' declaration and the announcement of an AI foundation are expected at the summit. Both leaders will also co-chair the Indo-French CEOs Forum. Important bilateral deals, including defense agreements, are expected to be signed in line with the 2047 roadmap to boost ties between the two nations. Later this evening, PM Modi will head to the historic city of Marseille, where he is scheduled to participate in multiple engagements with President Macron. Today's packed agenda reflects India's dynamic and forward-looking diplomacy. The Prime Minister's engagements-from setting global standards for AI to sealing strategic partnerships-underscore India's commitment to fostering a secure, innovative, and interconnected***

***world. RAJADURAI/ AKASHVANI NEWS /PARIS.***

The Prime Minister received a warm welcome upon his arrival in France, last night. Upon landing, he was greeted at the airport by France's Minister of the Armed Forces, Sébastien Lecornu, while the Indian community in Paris gathered to offer their heartfelt greetings. Despite the chilly weather, the Indian community in Paris gave Prime Minister Modi a heartwarming welcome. The air was filled with Modi chants, vibrant tricolors, and enthusiastic slogans as the community gathered to celebrate his arrival.

**(S/B - VOX POP)**

The Prime Minister took to social media to express his gratitude and pride in the vibrant spirit of the diaspora. Later, he attended a dinner hosted by French President Emmanuel Macron for the leaders participating in the AI Summit. The Prime Minister also conversed with United States Vice President J D Vance during the event.

Following the engagements in France, the Prime Minister will embark on a two-day visit to the United States at the invitation of President Donald Trump, departing from Marseille tomorrow.

**<><><> RAJADURAI, PARIS, MAIL/0653 HRS**

**VISHNU MP-I 11.02.2025**

**MORN. PREZ - UNANI DAY**

President Droupadi Murmu will inaugurate the two-day International Conference on Unani Day today in New Delhi. Minister of Science and Technology Dr. Jitendra Singh will also be present on the occasion.

The 11th of February is celebrated annually as Unani Day to honor the birth anniversary of the renowned Unani physician, educator, and freedom fighter, Hakim Ajmal Khan. The Central Council for Research in Unani Medicine, a premier research council under the Ministry of Ayush is hosting the two day International Conference on "Innovations in Unani Medicine for Integrative Health Solutions - A Way Forward". This conference will serve as a platform for dialogue, collaboration, and knowledge exchange, aiming to underscore the pivotal role of Unani Medicine in promoting global health and well-being.

**<><><> CB/Suparna/0500 HRS**

**VISHNU MP-I 11.02.2025**

**MORN. DRUG SEIZURE**

The Union Home Ministry has announced the seizure of drugs worth over 25 thousand crore rupees in 2024, marking a 55 percent increase from the 16 thousand crore rupees worth of drugs seized in 2023, as part of its Zero Tolerance policy against drugs. In a statement, the Ministry also highlighted the rise in seizures of more harmful and addictive substances, including synthetic drugs, cocaine, and pharmaceutical drugs used as psychotropic substances.

Notably, the quantity of cocaine seized saw a significant increase, rising from 292 kilograms in 2023 to 1,426 kilograms in 2024. Similarly, the seizure of Hashish grew from 34 quintals in 2023 to 61 quintals in 2024.

**<><>CB/BHANU/RAHISUDDIEN/0441 HRS**